ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ : 31.10.2025 సమయం : 13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. కాంగ్రెసు పార్టీ సీనియర్ నాయకుడు మహమ్మద్ అజారుద్దీన్ రాష్ట్ర మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు.

2. మొంథా తుపాను ప్రభావిత ఉమ్మడి వరంగల్ జిల్లాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏరియల్ సర్వే చేపడతారు.

3. సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా ఆయనకు ఘ న నివాళి అర్పించారు. ఐక్యతా పరుగు కార్యక్రమాలు నిర్వహించారు.

4. రాష్ట్ర వ్యాప్తంగా అక్కడక్కడా ఈరోజు తేలిక పాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు కురుస్తాయని వాతావరణ అధికారులు తెలియజేసారు.

**ప్రమాణ స్వీకారం:**

భారత్ క్రికెట్ మాజీ కెప్టెన్, కాంగ్రెసు పార్టీ సీనియర్ నాయకుడు మహమ్మద్ అజారుద్దీన్ రాష్ట్ర మంత్రిగా కొద్ది సేపటి క్రితం ప్రమాణ స్వీకారం చేశారు. హైదరాబాద్ లోని రాజభవన్ లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో అజారుద్దీన్ చేత గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రమాణం చేయించారు.

(Soundbyte- అజారుద్దీన్)

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క , పలువురు మంత్రులు, ఉన్నతాధికారులు ప్రమాణ స్వీకారోత్సవానికి హాజరయ్యారు. రాష్ట్రంలో గత ఎన్నికల తర్వాత 2023లో ఏర్పాటయిన రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వంలో దీనితో తొలిసారిగా మైనారిటీ కి స్థానం లభించినట్లయింది.

MSL

**రేవంత్ వరంగల్**

మొంథా తుఫాను ప్రభావంతో వరద ముంపునకు గురైన వరంగల్ , హన్మకొండ జిల్లాలలో నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటించనున్నారు. తొలుత హుస్నాబాద్, హన్మకొండ, వరంగల్ ప్రాంతాలలో వరద ప్రభావిత ప్రాంతాల్లో ఏరియల్ సర్వే నిర్వహిస్తారు. మధ్యాహ్నం హెలికాప్టర్ ద్వారా ఆర్ట్స్ కళాశాలకు చేరుకొని , అక్కడనుండి హన్మకొండ లో రంగంపేట , సమ్మయ్య నగర్ , పోతన నగర్ ప్రాంతాలను సందర్శిస్తారు. వరద బాధితులను పరామర్శిస్తారు.

పీటీసీ, వరంగల్

**రామచందర్ రావు**

భారీ వర్షాల కారణంగా ఆయా జిల్లాల్లో నష్టపోయిన రైతులు, ప్రజలను బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు ఈరోజు పరామర్శించనున్నారు. నల్గొండ , సూర్యాపేట, ఖమ్మం జిల్లాల్లో రామచందర్ రావు పర్యటిస్తారు.

పీఎన్

**పటేల్ జయంతి**

దేశ తొలి ఉప ప్రధానమంత్రి , ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతిని పురస్కరించుకుని తెలంగాణ వ్యాప్తంగా జాతీయ ఐక్యతా దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు . పటేల్ ఆశయాలను , దేశ సమైక్య సందేశాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లడానికి రాష్ట్ర వ్యాప్తంగా వివిధ జిల్లాల్లో 'రన్ ఫర్ యూనిటీ ' కార్యక్రమాలు ఉత్సాహంగా జరిగాయి.

**సర్దార్**

ప్రధానమంత్రి పదవిని దేశం కోసం త్యాగం చేసిన మహానుభావుడు సర్దార్ వల్లభాయ్ పటేల్ అని మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు అన్నారు. అణచివేతను సవాల్ చేసే శక్తిని సాధించాలని సర్దార్ బోధించారన్నారు. వల్లభాయ్ పటేల్ 150వ జయంతి వేడుకల్లో భాగంగా హైదరాబాద్ లోని గన్ పార్క్ లోని సర్దార్ విగ్రహం వద్ద జరిగిన కార్యక్రమంలో వెంకయ్య నాయుడు మాట్లాడారు.

**బైట్ - వెంకయ్య నాయుడు**

ఈ కార్యక్రమంలో పాల్గొన్న కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ ఆపరేషన్ పోలో ద్వారా హైదరాబాద్ సంస్థానాన్ని నిజాం పాలన నుంచి విముక్తి చేసిన గొప్ప రాజనీతిజ్ఞుడు సర్దార్ పటేల్ అని కొనియాడారు.

**బైట్ - కిషన్ రెడ్డి**

ఈ కార్యక్రమంలో మహారాష్ట్ర ఐటీ శాఖ మంత్రి ఆశిష్ సెల్లార్ , రాజ్యసభ సభ్యులు డాక్టర్ కె.లక్ష్మణ్, BJP రాష్ట్ర అద్యక్షులు N రామచందర్ రావు, పలువురు పార్లమెంట్, శాసన సభ సభ్యులు నివాళులు అర్పించారు. అంతకుముందు బషీర్ బాగ్ చౌరాస్తాలోని బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహం నూంచి గన్ పార్క్ వద్ద ఉన్న సర్దార్ వల్లభ్ భాయి పటేల్ విగ్రహం వరకు ఐక్యతా పరుగు నిర్వహించారు.

MSL/PTC, HYD

**పీపుల్స్ ప్లాజా**

హైదరాబాద్ లోని పీపుల్స్ ప్లాజా వద్ద నిర్వహించిన ప్రధాన 'రన్ ఫర్ యూనిటీ' కార్యక్రమానికి డీజీపీ శివధర్ రెడ్డితో కలిసి ప్రముఖ సినీ నటుడు చిరంజీవి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా చిరంజీవి మాట్లాడుతూ... సర్దార్ పటేల్ ఆశయాలను ప్రతి ఒక్కరూ ముందుకు తీసుకువెళ్లాలని, దేశ ఐక్యత కలిగి ఉండాలని పిలుపునిచ్చారు.

(సౌండ్ బైట్ ... చిరంజీవి)

చిరంజీవి స్వయంగా పరుగులో పాల్గొని, పోలీసులను, యువతను ఉత్సాహపరిచారు. డీజీపీ శివధర్ రెడ్డి ప్రసంగిస్తూ... 565 సంస్థానాలుగా ముక్కలైన దేశాన్ని ఏకం చేసిన పటేల్ గొప్పదనాన్ని వివరించారు . హైదరాబాద్ నగర పోలీసు కమిషనర్ సజ్జనార్ మాట్లాడుతూ, దేశాన్ని ఒకే తాటిపైకి తీసుకువచ్చిన వ్యక్తి పటేల్ అని , ఆయన నిబద్ధత , క్రమశిక్షణను అందరూ ఆదర్శంగా తీసుకోవాలని కోరారు . ఈ కార్యక్రమంలో హైదరాబాదులోని మూడు పోలీస్ కమిషనరేట్ల ఉన్నతాధికారులు, యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

(పీటీసీ, హైదరాబాద్)

**రన్ ఫర్ యూనిటీ-జిల్లాలు**

జిల్లాల్లోనూ 'రన్ ఫర్ యూనిటీ ' కార్యక్రమాలు విజయవంతమయ్యాయి. జిల్లా అధికారులు, పోలీసులు, సామాన్య పౌరులు దేశ సమైక్యతకు తమ నిబద్ధతను చాటుకున్నారు . కరీంనగర్ జిల్లా అల్గునూర్ లో కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో 5 కె రన్ నిర్వహించారు.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో కొత్తగూడెం రైల్వే స్టేషన్ నుంచి పోస్ట్ ఆఫీస్ సెంటర్ వరకు సాగిన 2K రన్ను ఎస్పీ రోహిత్ రాజ్ ప్రారంభించారు.

వికారాబాద్ జిల్లా కేంద్రంలో 'రన్ ఫర్ యూనిటీ 'ని ఎస్పీ నారాయణ రెడ్డి , డీఎస్పీ బాలకృష్ణారెడ్డి ప్రారంభించారు.

జగిత్యాల జిల్లా కేంద్రంలోని పోలీస్ ప్రధాన కార్యాలయం నుంచి స్వామి వివేకానంద మినీ స్టేడియం వరకు ఐక్యతా ర్యాలీని ఎస్పీ అశోక్ కుమార్ ప్రారంభించారు.

ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ 'రన్ ఫర్ ది యూనిటీ'ని జెండా ఊపి ప్రారంభించారు.

రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో రన్ పర్ యూనిటీ కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ మహేష్ బీ గీతే ప్రారంభించారు.

దేశ ఐక్యతకు పునాది వేసిన గొప్ప వ్యక్తి సర్దార్ వల్లభాయ్ పటేల్ అని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. రన్ ఫర్ యూనిటీ ర్యాలీని ఆయన జెండా ఊపి ప్రారంభించారు.

రాష్ట్రీయ ఏక్తా దివస్ ర్యాలీని ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ , ఏఎస్పీ చిత్తరంజన్ లు ప్రారంభించారు.

ములుగు జిల్లాలో రన్ ఫర్ యూనిటీని ఎస్పీ డాక్టర్ శబరీష్ జెండా ఊపి ప్రారంభించారు.

మంచిర్యాల జిల్లాలో జాతీయ ఐక్యతా ర్యాలీని కలెక్టర్ కుమార్ దీపక్ , డిసిపి భాస్కర్ ప్రారంభించారు.

మహబూబాబాద్ లో ఐక్యత 2 కె రన్ ను జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ , పోలీసు సూపరింటెండెంట్ సుధీర్ రాంనాధ్ కేకన్ ప్రారంభించారు.
సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా నిర్మల్ లో టూ కే రన్ ను పోలీసు సూపరింటెండెంట్ జానకి షర్మిల ప్రారంభించారు.

సర్దార్ జయంతి సందర్భంగా జనగామ జిల్లా కేంద్రంలో పోలీసులు రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పాల్గొన్నారు.

జాతీయ ఐక్యత దినోత్సవం పరుగును నల్లగొండ జిల్లా కేంద్రంలో ఎస్పీ శరత్ చంద్ర పవార్ ప్రారంభించారు.

నాగర్ కర్నూల్ జిల్లా బీజేపీ కార్యాలయంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగేందర్ గౌడ్ ఆధ్వర్యంలో పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

సిద్దిపేట జిల్లా కేంద్రంలో జరిగిన "రన్ ఫర్ యూనిటీ " ని ఏసిపి రవీందర్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు.

పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన సర్దార్ జయంతి కార్యక్రమంలో కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాల్గొని నివాళులర్పించారు.

వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి , ఎస్పీ రావుల గిరిధర్ సమైక్యత 2కె రన్ ను ప్రారంభించారు. ఆరోగ్యంతో పాటు దేశ సమైక్యత కోసం పాటుపడాలని ఎస్పీ కోరారు.

(కరీంనగర్, జగిత్యాల, వనపర్తి, ఖమ్మం, వికారాబాద్, కొత్తగూడెం, సిరిసిల్ల, జగిత్యాల, ములుగు, ఆసిఫాబాద్, మంచిర్యాల, మహబూబాబాద్, నిర్మల్, నాగర్ కర్నూ ల్, నల్గొండ, పెద్దపల్లి, సిద్దిపేట)

**వెదర్**

రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లోనూ అక్కడక్కడా ఈరోజు తేలిక పాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ ప్రాంతీయ వాతావరణ కేంద్రం తెలియజేసింది. వచ్చే ఐదు రోజులు ఇదే పరిస్థితి ఉంటుందని పేర్కొంది.

పీఎన్

**తుఫాను నష్టం-మంత్రి తుమ్మల**

మొంథా తుఫాను ప్రభావంతో రాష్ట్రంలో ప్రాథమిక అంచనా ప్రకారం నాలుగున్నర లక్షల ఎకరాల్లో పంట నష్టం జరిగినట్లు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. నిన్న సాయంత్రం ఖమ్మంలోని మున్నేరు పరివాహక ప్రాంతాల్లో పర్యటించిన మంత్రి , పునరావాస కేంద్రాల్లోని బాధితులను పరామర్శించి , వారికి తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.

(పీటీసీ, ఖమ్మం)

**పొన్నం**

రాజకీయాలకు అతీతంగా మోంథా తుపాను విపత్తును ఎదుర్కొని రైతులకు ప్రజలకు అండగా ఉందామని బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గం పరిధిలో తుఫాన్ కు దెబ్బతిన్న పంటలు , రోడ్లు, కల్వర్టులను మంత్రి పొన్నం ప్రభాకర్ పరిశీలించారు.

పీటీసీ, సిద్దిపేట

**వరద**

వరద ముంపులో చిక్కుకున్న ప్రజలకు ఆహారం అందేలా చర్యలు చేపట్టాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డా.సత్య శారద అన్నారు. 40 వ డివిజన్ లోని బీరన్న కుంట ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటుచేసిన పునరావాస కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించి బాధితులను పరామర్శించి అందిస్తున్న సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వరద నీరు పూర్తి స్థాయి లో తగ్గేవరకు పునరావాస కేంద్రాన్ని విడిచి వెళ్లకూడదని సూచించారు.

పీటీసీ, వరంగల్

**కిట్స్**

ఆసిఫాబాద్ జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలకు డ్రీమ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సైన్స్ కిట్స్ పంపిణీని జిల్లా విద్యా శాఖ సైన్స్ అధికారి కటకం మధుకర్ ప్రారంభించారు. జిల్లాకేంద్రంలోని జిల్లా పరిషత్ స్కూల్, మహాత్మా జ్యోతిబా ఫూలే హైస్కూల్ , ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ , పీటీజీ స్కూల్ లలో సైన్స్ కిట్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ బోండ్ల కృష్ణారెడ్డి మాట్లాడుతూ , "ఈ సంవత్సరం మొత్తం 50 ప్రభుత్వ పాఠశాలలకు సైన్స్ కిట్స్ పంపిణీ చేస్తామన్నారు.

పీటీసీ, ఆసిఫాబాద్

**ఇందిరా గాంధీ**

మాజీ ప్రధానమంత్రి దివంగత ఇందిరా గాంధీ వర్ధంతి కార్యక్రమాలను రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. సిరిసిల్ల , వేములవాడ పట్టణాలతో పాటు జిల్లాలోని అన్ని మండలాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇందిరాగాంధీ చిత్రపటాలకు , విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

పీటీసీ, సిరిసిల్ల

**కవిత**

మానవతా దృక్పథంతో రైతులు పండించిన ధాన్యం తడిసినా , మొలకత్తినా ప్రభుత్వం కొనుగోలు చేయాలని జాగృతి అధ్యక్షురాలు కవిత కోరారు. జాగృతి జనం బాట పేరుతో చేపట్టిన కార్యక్రమంలో భాగంగా ఈరోజు కవిత కరీంనగర్ జిల్లాలో పర్యటిస్తున్నారు. తుఫాన్ ప్రభావంతో నష్టపోయిన రైతులను కలిసి వారు పడుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కవిత మీడియాతో మాట్లాడుతూ తేమ శాతంతో సంబంధం లేకుండా తడిసిన ధాన్యం మొత్తం కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.

పీటీసీ, కరీంనగర్